ప్రకాశం జిల్లా తేది:26.06.2025

మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు, మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు : ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు

యువత మాదక ద్రవ్యాల వినియోగం వైపు ప్రభావితులు కావద్దని, డ్రగ్స్ రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సంకల్పం తీసుకోవాలి: ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఐఏఎస్ గారు

డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీస్ లు

అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ

డ్రగ్స్ వద్దు బ్రో .... అను నినాధంతో మార్మోగిన ప్రకాశం జిల్లా

మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ గారు

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ.ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్ గారు, ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఐఏఎస్ గారు, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన రావు, శ్రీ బి ఎన్ విజయ కుమార్, ఎపి మాల సంక్షేమ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. పి. విజయకుమార్, లైవ్ స్టాక్ డెవెలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ శ్రీ షేక్ రియాజ్, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు యువత కొత్తదనం పట్ల ఆకర్షితులవుతూ ఒకసారి వాడి చూద్దామనే భావనలో ఉండి డ్రగ్స్ వినియోగం దిశగా ప్రభావితులవుతారన్నారని, ఒకసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వారు జైలుకు వెళ్ళడం, వారికి ఉద్యోగ అవకాశాలు పొందలేక జీవితం నాశనం అయ్యే పరిస్థితి కలుగుతుందన్నారు. మంచి భారతదేశం, మంచి ఆంధ్రప్రదేశ్ ఉండాలన్న లక్ష్యంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటూ విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం స్టార్ట్ చేయరాదని సూచించారు. రానున్న రోజుల్లో ప్రతి పాఠశాల, కళాశాలలో కమిటీలను ఏర్పాటుచేసి వారికి డ్రగ్స్ వినియోగం వలన కలుగు దుష్ఫలితాలను వివరిస్తూ పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు నియంత్రణ దిశగా అలవాటు పడిన వారిని డి - అడిక్షన్ సెంటర్లో చేర్పించడం, సరఫరా చేస్తున్న వారిని గుర్తించడం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు గంజాయిని అరికట్టుటకు ఐజి

నేతృత్వంలో ప్రతి జిల్లా లో 30 మంది తో ఈగిల్ అనే విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 41 కేసులను నమోదు చేసి 220 మందిని గుర్తించి అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. అలాగే వారి ప్రవర్తనలో మార్పు వచ్చేలా కూడా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా ఐఏఎస్ గారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సందర్భంగా '' నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పెద్దఎత్తున ర్యాలీలు, అవగాహన సదస్సులు జరుపుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ప్రకటించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రకాశం జిల్లాను కూడా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా ప్రతి కళాశాలలో, స్కూల్స్ నందు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రకాశం జిల్లా లో కూడా ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి కేవలం 4 నెలల కాలంలోనే ప్రకాశం జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు, అరికట్టుటకు ప్రభుత్వం పరంగా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, అన్నీ వర్గాల ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వాములై ప్రకాశం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటూ విద్యార్థుల భవిష్యత్తునకు బంగారు బాట వేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు.

ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ గారు, డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వినియోగం వలన కలుగు దుష్పరిణామాలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదన్నారు. అలాగే రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టుటకు, నియంత్రించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో 30 మందితో ఈగల అనే విభాగాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. నేడు యువత మాదక ద్రవ్యాలను వినియోగిస్తున్నారని వీటిని అరికట్టే దిశగా మాదకద్రవ్యాల నియంత్రణ పట్ల ప్రజలను చైతన్యవంతులను చేస్తూ పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించడం వలన నివారణ సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్ళుతూ చదువుపట్ల శ్రద్ధ చూపాలని సూచించారు.

సంతనూతలపాడు శాసన సభ్యులు శ్రీ బి ఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ గారు, జూన్ 26తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రవాణా మరియు వినియోగాన్ని నిర్మూలించాలన్న ఉద్దేశ్యంతో ఈగిల్ అనేలా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి

డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్నదన్నారు.  మత్తు పదార్థాలకు అలవాటు పడిన  వారి భవిష్యత్తు, ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని, దాని ప్రభావం ఆ కుటుంబం పై కూడా పడుతుందన్నారు.  యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించాలన్నారు.

అక్రమ మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972,  స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమం  అనంతరం పోలిసు పరేడ్ గ్రౌండ్ నుండి అద్దంకి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.  ఈ ర్యాలీలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా ఐఏఎస్ గారు, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన రావు, శ్రీ బి ఎన్ విజయ కుమార్, ఎపి మాల సంక్షేమ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్  డా. పి. విజయకుమార్,  లైవ్ స్టాక్ డెవెలప్మెంట్  ఏజెన్సీ చైర్మన్  శ్రీ షేక్ రియాజ్, డిఎస్పి లు ఆర్. శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నాగరాజు, రమణ కుమార్, సిఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది, విద్యార్థులు సుమారు 6000 మంది, మొత్తం 8000 మంది ర్యాలీలో పాల్గొన్నారు.












ప్రకాశం పోలీస్


POLICE PARADE GROUND
ONGOLE, PRAKASAM DIST.








ప్రకాశం పోలీస్



